దేశ సంపద లూటీ

వైసీపీ, టీడీపీ, బీజేపీకి పాదాక్రాంతం - ప్రశ్నిస్తే హత్యలు, కేసులు

ప్రజా చైతన్యం కోసమే ప్రచార భేరీ: సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

విశాలాంధ్ర - గూడూరు : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను లూటీ చేసి అదానీ, అంబానీలకు కట్టబెడుతోందని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామానాయుడు, వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సాయంత్రం గూడూరులో వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ప్రారంభించిన పాదయాత్ర ముగింపు సభ గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ లో సీపీఐ, సీపీఎం నాయకులు జీ. శశికుమార్, జోగి శివకుమార్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అవలంభిస్తోందన్నారు. 16లక్షల కోట్ల కార్పొరేట్ దిగ్గజాల రుణాలను మాఫీ చేసి ఆ భారిన్ని పన్నులు, నిత్యావసర ధరల పెంపు రూపంలో ప్రజలపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో మతోన్మాద చిచ్చు రేపుతూ దేశ సంపదను లూటీ చేసి కార్పొరేట్లకు కట్టబెడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోదీ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడని అభివృద్ధి అంటే ప్రభుత్వ రంగ సంస్థలు, పోర్టులు, విమానాశ్రయాలు రైల్వే, ఎల్‌ఐసీ వంటి ఆదాయవనరులు సమకూర్చే సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే అభివృద్ధి అనుకుందామా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా సీపీఐ, సీపీఎం పార్టీలు బీజేపీ అరాచకాలను ఎండగట్టేందుకు ప్రచార భేరీ నిర్వహించామన్నారు. వాస్తవాలను గ్రహించి ప్రజలు వామపక్షాల పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ, సీపీఎం తిరుపతి జిల్లా కార్యదర్శులు మురళి, నాగరాజు మాట్లాడారు. అంతకుముందు ప్రజానాట్య మండలి కళాకారులు క్రాంతికుమార్ ఆలపించిన విప్లవ గీతాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, షేక్. కాలేషా, ఎంబేటి చంద్రయ్య, చల్లా వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు జోగి శివ కుమార్, పామంజి మణి, ఎస్. ముత్యాలయ్య, సురేష్, ప్రసాద్, చంద్రయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందన వినతులకు సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలి : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశిత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంత ం గా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమూలో జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీతో కలసి జిల్లా కలెక్టర్ స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డి ఆర్ ఓ శ్రీనివాసరావు, ఎస్ డి సి లు కోదండ రామిరెడ్డి, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు- 69, పంచాయతీ రాజ్ -6, సివిల్ సప్లైస్ -1, అటవీ శాఖ -2, డిసెబుల్డ్ వెల్ఫేర్ -1, హ్యాండ్ లుమ్స్ -1, డి ఆర్ డి ఏ -1, పోలీస్ -7, ఐ సి డి ఎస్ -2, సర్వే -2, డ్వామా -4, డి.ఎం.హెచ్. ఓ -1, మునిసిపల్ కార్పొరేషన్ -2, ఏ.పి.ఎస్.పి. డి.సి. ఎల్ -1 లు కలిపి మొత్తం 100 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికే స్పందన: కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికే మనం నిర్వహిస్తున్న డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమని అధికారులకు చెబుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అన్నారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పిర్యాదులను స్వీకరించారు. పిర్యాదులను కమిషనర్ పరిశీలించి, వాటిని పరిష్కరించమని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత,ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి,రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ,ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్రరెడ్డి,సంజీవ్ కుమార్, మహేష్, గోమతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ షణ్ముగం,మేనేజర్ చిట్టిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలోని పెద్ద కనపర్తి గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ హేమలత మాట్లాడుతూ... పొలంలో దిగిన ప్రతి రైతూ లాభ పడాలన్నారు. ఇది ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యపడుతుందన్నారు. రైతులు తమ పంటలకు రసాయన మందుకు బదులుగా ఘన, ద్రవ జీవామృతాలు తయారు చేసుకోని భూమిలో వేసుకోవాలన్నారు. రాబోవు కాలంలో రైతులకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యమన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు అధిక మొత్తంలో పెట్టుబ డులు పెట్టి నష్ట పోతున్నారన్నారు. ఇక ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది డెమో లో భాగంగా పొలబడి నిర్వహించారు.

జిల్లాస్థాయిలో డిఎం పురంకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిల్లాస్థాయిలో కార్వేటినగరం మండలం డిఎం పంచాయతీ ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు సోమవారం చిత్తూరులో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు చేతులు మీదుగా ఇంజన్ తులసి కృష్ణ యాదవ్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ అవార్డు రావడం పై సర్పంచ్ ఇంజన్ తులసి కృష్ణ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. దీంతో మరింత పంచాయతీపై బాధ్యత పెరిగిందన్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీడీవో మోహన్ మురళి, కార్యదర్శులు గోపి హేమ కుమారులు సర్పంచ్ను అభినందించారు. ఎంపీటీసీ ధన శేఖర్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ మిస్టర్ తమిళనాడు 2023 పోటీలలో పుత్తూరు యువకుల విజయం

- పుత్తూరు యువకులు 2,4 స్థానాలలో కైవసం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతాలు చెందిన యువకుడు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరంలో నిర్వహించిన మిస్టర్ తమిళనాడు ఇంటర్ స్టేట్ 2023 ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి బాడీ బిల్డింగ్ పోటీలలో పుత్తూరు కు చెందిన నాగూర్ పాల్గొని రెండవ విజేతగా నిలిచారు అదేవిధంగా మిస్టర్ తమిళనాడు మెన్ ఫిజిక్ పోటీలో పుత్తూరు కు చెందిన బి.ఎస్ హేమాద్రి పాల్గొని నాలుగవ విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి ట్రైనింగ్ అయినందుకుగాను, చాలా సంతోష్ కరంగా ఉందని,మరియు బాడీ బిల్డింగ్ కోచ్ కి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీరాజ్ వ్యవస్థతోనే అధికార వికేంద్రీకరణ

- పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - సత్యవేడు: పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుతోనే గ్రామస్థాయిలో రాజకీయ అధికార వికేంద్రీకరణ జరిగిందని సత్యవేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో రమణ కుమార్ పర్యవేక్షణలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలకు ఆమె అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సరోజిని, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివయ్య,జూనియర్ అసిస్టెంట్ అయ్య ప్ప,పంచాయతీరాజ్ విస్తరణాధికారి మునిరవికుమార్,పంచాయతి సెక్రటరీ రజిత, ఎంపిటిసి మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బెల్ట్ రమేష్,గురు ప్రసాద్,గురునాథం ,శ్రీరా ములు రెడ్డి,శ్రీధర్ రెడ్డి,టెంకాయల కృష్ణయ్య,పునీత్ కుమార్,రాబిన్,రమణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిపిఐ నాయకులు ప్రభాకర్ ఇంట సిపిఐ జిల్లా నాయకులు

విశాలాంధ్ర-చిల్లకూరు: సీనియర్ సిపిఐ నాయకులు సిహెచ్ ప్రభాకర్ ఇటీవల స్వల్ప అనారోగ్యంతో నెల్లూరు లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వారంరోజులుగా చికిత్స పొందిన విషయం తెలిసిన సిపిఐ రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా సిపిఐ మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగ రాజులు నెలబల్లి-రెట్టపల్లి లోని ప్రభాకర్ ఇంటికి వచ్చి ఆరోగ్యం ఎలా ఉందని పరామర్శిం చారు. సిపిఐ గూడూరు నియోజకవర్గ సమితి సభ్యులు,మండల సిపిఐ కార్యదర్శి గుండాల రమేష్, నెలబల్లి-రెట్టపల్లి సిపిఐ శాఖ కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య తదితరులు ఉన్నారు.

అర్చక కుటుంబానికి 12 వేల ఆర్థిక సాయం



విశాలాంధ్ర-కోట: -శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కోటలోని భట్టారం రవికుమార్ శర్మ స్వామికి 7వేల రూపాయలు నగదులతోపాటు, 5వేల రూపాయలు విలువచేసే ఫలసరుకులు ,కూరగాయలు దాత ప్రవాస భారతీయులు రామ్ రెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో సోమవారం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగాశ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ కోటలో నివాసం ఉంటూ అర్చకత్వం,పురోహితం జీవనాధారంగా జీవిస్తున్న భట్టారం రవికుమార్ స్వామి నెల రోజుల క్రితం జరిగిన ప్రమాదం కారణంగా భుజం వద్ద ఆపరేషన్ జరిగి వైద్యుల సలహా మేరకు రెండునెలలు విశ్రాంతిగా ఉండవలసిన రావడంతో వారి కుటుంబ పోషణ ఇబ్బంది కావడంతో దాతలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : పట్టణంలోని మహదేవ నగర్ లో వెలసి ఉన్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు ఈనెల 27వ తేదీ నుండి మే ఒకటో తేదీ వరకు కుంభాభిషేక మహోత్సవాన్ని వేద పండితులచే అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. మరియు వీర బ్రహ్మం గారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని చిట్టేటి వందయ్య స్వామి ఆశీస్సులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చిట్టేటి పెరుమాలు తెలిపారు. కావున పట్టణములోని భక్తులందరూ విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించవలసిందిగా కోరుతున్నామన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు చొరవ చెప్పాలి

చిత్తూరులో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర -చిత్తూరు: గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపిటిసి లు, అధికారులు సమన్వయంతో పని చేయాలి: జెడ్ పి చైర్మన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని వై ఎస్ ఆర్ సభా వేదిక నందు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ విచ్చేయగా జెడ్పి వైస్ చైర్మన్ లు ధనుంజయరెడ్డి, రమ్య, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శంకర్ బాబు, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, మహిళా సంక్షేమ స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి, జెడ్పిటిసి లు, ఎం పి టి సి లు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.జాతీయ పంచాయతీరాజ్ దినంను పురస్కరించుకుని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి మధ్యప్రదేశ్ లోని రేవా గ్రామ పంచాయతిలో జరిగే వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో వీక్షించే ఏర్పాట్లు చేశారు. వైస్ చైర్మన్ లు ధనుంజయ రెడ్డి ,రమ్య , వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.వేడుకలను పురస్కరించుకుని వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన పంచాయతీల సర్పంచ్ లకు జెడ్ పి చైర్మన్, కలెక్టర్ అవార్డ్ లను ప్రధానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి చేయాలి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర- తిరుపతి : నగర మేయర్ శిరీష, కమిషనర్ హరిత, అధికారులతో కలిసి పరిశీలన నగర పాలకసమయం లేదు మిత్రమా ఏప్రిల్ 30వ తేదీ లోపల తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును శరవేగంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి.తాతయ్య గుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును గాంధీ విగ్రహం కూడలి నుండి తుడా ఆఫీస్ వరకు తిరుపతి నగర మేయర్ శ్రీమతి డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, ఉప మేయర్ ముద్ర నారాయణ, అధికారులతో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తిరుపతి గంగ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో శరవేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు.మేయర్ శ్రీమతి డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ మాట్లాడుతూ తాతయ్య గుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ప్రజలకి ఇబ్బంది కలక్కుండా నాణ్యతతో శరవేగంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.మాస్టర్ ప్లాన్లు రోడ్లను పరిశీలించే వారిలో మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డివిజన్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం,డి.ఈ. దేవిక, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యులు సీఆర్. రెడ్డి ఇకలేరు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సిఆర్. రెడ్డి (95) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పేద, బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేసే వ్యక్తి, గ్రామీణ ప్రజలకు ఆయన ఒక ఆరాధ్య దైవం. వైద్య రంగంలోనే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలు తో పాటు గూడూరు బస్టాండ్ వద్ద ఉన్న సాయి బాబా దేవాలయం ఆయన నిర్మించారు. విద్యార్థినులకోసం మహిళా కళాశాల ఏర్పాటు చేసి ఉన్నతంగా తీర్చిదిద్దిన గనత ఆయనకే దక్కింది. ఆయన కుమార్తె, అల్లుడు కూడ డాక్టర్లుగా సేవలు అందిస్తున్నారు.సోమవారం సాయంత్రం ఆయన మృతి చెందారు. డాక్టర్ సీఆర్ రెడ్డి మృతితో గూడూరు ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.%శి4/24, 20:08రి వాష్టుఱని జీుఝిశ్రీబశ్రీశ్రీఖష్ట%: స్పందనకు జిల్లా ఎస్పీగూడూరు పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. స్పందనలో వివిధ మండలాల నుండి తరలివచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత పోలీసు అధికారులతో చర్చించి పరిష్కరించారు. మరికొన్ని అర్జీలకు విచారించి న్యాయం చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరించుకు నేందుకు స్పందన కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతాలలో ప్రతి మూడు నెలలకోసారి స్పందన కార్యక్రమానికి హాజరవుతానన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం వివిధ మండలాల నుండి 50 మందికి పైగా బాధితులు ఎస్పీకి అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి, సీఐలు దశరథరామారావు, హజరత్ బాబు, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, ఎస్ఐలు పవన్, బ్రహ్మనాయుడు, గోపాల్, సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

సీనియర్ సిపిఐ నాయకులు ప్రభాకర్ ఇంట సిపిఐ జిల్లా నాయకులు

విశాలాంధ్ర-చిల్లకూరు: సీనియర్ సిపిఐ నాయకులు సిహెచ్ ప్రభాకర్ ఇటీవల స్వల్ప అనారోగ్యంతో నెల్లూరు లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వారంరోజులుగా చికిత్స పొందిన విషయం తెలిసిన సిపిఐ రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా సిపిఐ మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజులు నెలబల్లి-రెట్టపల్లి లోని ప్రభాకర్ ఇంటికి వచ్చి ఆరోగ్యం ఎలా ఉందని పరామర్శించారు. సిపిఐ గూడూరు నియోజకవర్గ సమితి సభ్యులు,మండల సిపిఐ కార్యదర్శి గుండాల రమేష్, నెలబల్లి-రెట్టపల్లి సిపిఐ శాఖ కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ సర్పంచిగా ప్రశంసా పత్రం అందుకున్న నిడిగుర్తి సర్పంచ్

విశాలాంధ్ర - వాకాడు: ఉత్తమ సర్పంచిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మల్లాపు నాగరాజు సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా వాకాడు మండలంలోని తీర ప్రాంత పంచాయతీ అయిన నిడుగుర్తి సర్పంచ్ మల్లాపు నాగరాజు కు జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారి,డిపిఓ రాజశేఖర్ రెడ్డి,గూడూరు డి ఎల్ పి ఓ రమణ,సర్పంచ్ నాగరాజును శాలువాలతో సన్మానించారు నాగరాజు వాకాడు మండలంలో నిడుగుర్తి పంచాయతీలో చేసిన అభివృద్ధి సంక్షేమ దృష్ట్యా జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నరని ఎల్లవేళలా ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పలువురు నాయకులు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సిపిఐ,సీపీఎం, ఆధ్వర్యంలో ప్రచార భేరి

విశాలాంధ్ర ..వెంకటగిరి: సిపిఐ , సిపిఎం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వెంకటగిరి టౌన్ నందు ఆఫీస్ సెంటర్లో ప్రచార సమావేశం జరిగింది తర్వాత అక్కడి నుండి ద్వారకా హెూటల్ సెంటర్ వరకు ఇరువైపులా ప్రచార బేరి పాంప్లెట్స్ పంచుతూ కార్యక్రమంను పాదయాత్ర చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, పల్లిపాటి బాలకృష్ణ, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, జయలక్ష్మి, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులపై ధరలు రోజురోజుకు పెంచుతూ సామాన్యుడు పై పెనుభారం మో పేల వ్యవహరిస్తున్నాయని మన రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం ప్రత్యేక హెూదా పోలవరం నిధులు ఏమి రాజధాని నిర్మాణం రైల్వే జోన్ రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ పార్లమెంట్లో విభజన విభజన చట్టంలో ఉన్నప్పటికీ అమలపరచకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాయని వచ్చే ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలకు తగిన బుద్ధి ప్రజలు చెప్తారని కేజీ బేసిన్ లో అపారమైన గ్యాస్ నిధులను గుజరాత్ రాష్ట్రానికి ఆదాని ద్వారా చేరవేసి కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకు వస్తున్నారని కృష్ణపట్నం పోర్టు ఏపీ జెన్కో ఎయిర్పోర్టులను ఆదానిక అంత కట్టారు విశాఖ ఉక్కును జిందాల్తో మరో కార్పొరేట్ రాబందులకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం గట్టిగా కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి దాసోహం అంటున్నారు ఇంత ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేని దిన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు విరిచేలా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, నదియ,సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజా, స్టేట్ వందర్స్ జిల్లా అధ్యక్షులు మునేంద్ర, పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం.. అదే చెవిరెడ్డి లక్ష్యం..!

చంద్రగిరి నియోజకవర్గంలో 5 లక్షల మందికి రక్త పరీక్షలు

విశాలాంధ్ర - తిరుపతి: చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి చేరిన అత్యాధునిక యంత్రాలు - తొలిసారిగా కలెక్టర్ కార్యాలయ ఉద్యోగుల నుంచి రక్త సేకరణవిశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అందరికీ ఆరోగ్యం.. అదే ఆయన లక్ష్యం.. ఆరోగ్యమే మహాభాగ్యం.. చంద్రగిరిని ఆరోగ్య సిరిగా మార్చేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం. తన నియోజకవర్గంలో జీవించే 5 లక్షల మందికి ఉచితంగా రక్త పరీక్షలు చేసి అంతర్గతంగా దాగియున్న ప్రాణాంతకమైన వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందించే ఓ మంచి కార్యక్రమానికి రంగం సిద్ధం చేశారు. అప్పడే పుట్టిన బిడ్డ నుంచి వందేళ్ల ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి వారి స్వగ్రామంలోనే రక్త పరీక్షలు చేయనున్నారు. వందలాది మంది వైద్య సిబ్బంది, వేలాది మంది వాలంటీర్లు, ప్రభుత్వ అధికారుల బృందం ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులవుతారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి వైద్యం, ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్న ఘనత చెవిరెడ్డికి దక్కుతుంది. ఇందుకోసం హైదరాబాదుకు చెందిన ప్రివియా హెల్త్ కంపెనీతో ఒప్పందం చేసుకుని అడుగులు ముందుకు వేస్తున్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె - ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో టీటీడీ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమలలో పనిచేసే సులబ్, చైతన్య జ్యోతి కాంటాక్ట్ వర్కర్స్ నిరసన చేపట్టారు. చైతన్య జ్యోతి కాంటాక్ట్ ప్రారంభంలో వర్కర్స్ కు రూ.11 వేల రూపాయలు జీతంగా నిర్ణయించి విధుల లోకి తీసుకొని రూ.9 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని వర్కర్స్ వాపోతున్నారు .పైగా ప్రస్తుతం తమకు చెల్లిస్తున్న జీవితంలో మరో వెయ్యి రూపాయలు కోతకోస్తున్నట్టు వర్కర్స్ కు తెలియడంతో నిరసనకు దిగినట్లు బాధితులు తెలిపారు. అలాగే గత 25 సంవత్సరాలుగా టిటిడి ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తూ జీవనం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు ఆలోచించి మాకు నెలసరి వేతనాన్ని ఏర్పాటు చేసి ఖచ్చితమైనటువంటి జీతాన్ని అమలుపరచి మాకు జీవనోపాధిని కల్పించాలని వారు అధికారులకు తెలిపేందుకు నిరసన చేపట్టినట్లు వర్కర్స్ తెలిపారు. - ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో టీటీడీ : పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు తాత్కాలికంగా 500 మంది కార్మికులను నూతనంగా తిరుమలకు రప్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. టీటీడీ భక్తుల కోసం సేవలందిస్తున్న వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అత్యవసర సర్వీసుల కిందకు వస్తాయి. కాబట్టి వీరు ఆందోళన కు దిగడానికి ముందుగానే యాజమాన్యానికి తెలియజేయాలి. అలాకాకుండా భక్తులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి 24 గంటల్లోగా వీరు తమ విధుల్లో చేరక పోతే యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అంతే కాకుండా ఈ విషయమై టీటీడీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది.

ఏ.పీ.ఆర్.జే.సి.ల్లో ఇంటర్మీడియేట్ ప్రవేశానికి దరఖాస్తులకు 28 ఏప్రిల్ వరకు గడువు పొడిగింపు

-కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2023-24వ సంవత్సరానికి గానూ ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం లో ప్రవేశానికి ఈనెల 28వ తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని,ప్రవేశ పరీక్ష 20/05/2023 అని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు.ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బీపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లతో పాటు వృత్తి విద్యా కోర్సులైన ఈఈటీ, సీజీటీ గ్రూపుల్లో సీటు పొందవచ్చన్నారు.ఏ.పీ.ఆర్.జే.సి. కళాశాలలో విలువలతో కూడిన ప్రామాణిక విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బోధన మరియు ఉచిత వసతి ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వం విద్యా సంస్థల నందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధించ దానికి తమ విద్య సంస్థ కృషి చేస్తుందని తెలియ చేశారు.గత ఏడాది 2022 ఏ.పీ.ఆర్.జే.సి. ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకును తమ విద్యార్థిని సొంతం చేసుకున్నారు అని,గత 33 సంవత్సరాలుగా సైనిక్ , నవోదయ, పాలిటెక్నిక్ ఎపిఆర్‌జెసి వంటి పోటీ జాతీయ మరియు రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులను సాదిస్తునట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు

వరగలి అడ్డరోడ్డువద్ద మంచినీటి బోరు వినియోగంలోకి

విశాలాంధ్ర-చిల్లకూరు: వరగలి అడ్డరోడ్డువద్ద ఉన్న మంచినీటి బోరు నుండి నీరు రాకపోవడంతో సెంటర్ లోని అంగళ్ళవారు , ప్రజలు , ప్రతి శుక్రవారం పశువుల సంతకు వచ్చే వ్యాపారులు, చుట్టుపక్కల నివాసం ఉంటున్నవారు పలు ఇబ్బందులు పడ్డారు. విషయం గూడూరు మున్సిపల్ ఎఇ సరిత దృష్టి కి తీసుకురావడంతో, తక్షణమే స్పందించారు. సిబ్బంది ని పంపి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. ప్రతి ఒక్కరూ ఎఇ సరితను ప్రశంసించారు. మంచినీరు అందుబాటులోకి రావడంతో అందరూ ఆనందంతో అభినందించారు.

అభివృద్ధిలో భాగస్వామ్యులు కండి : ఎంపీపీ

విశాలాంధ్ర పెళ్లకూరు:-పెళ్లకూరు మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయం నందు సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని మండల ఎంపీపీ పోలం రెడ్డి .శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి యన్. ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ పంచాయతీలుగా గుర్తింపు పొందిన 11 పంచాయతీలకు సంబంధించిన ప్రశంసా పత్రము అందజేసి,గ్రామ సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను శాలువాలు కప్పి ,పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో సురేష్ బాబు,ఎంపీటీసీలు,ఏపీవోమునిరాజా,ఏపీఎందయానందం,సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటలో 9 పంచాయతీలకు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-కోట:- కోట మండలంలోని 9 పంచాయతీలు కోట,గూడలి, ఊనుగుంటపాలెం ,చిట్టేడు,వంజివాక,తిన్నెలపూడి,కొత్తపట్నం ఉత్తమ నెల్లూరు,నెల్లూరుపల్లి ఉత్తమ పంచాయతీ అవార్డులు అందుకున్నాయి దీంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అంజమ్మ,ఎంపీటీసీ షంసుద్దీన్, ఎంపీడీవో భవాని,ఇన్చార్జి ఈ.ఓ.పి.ఆర్డి కిరణ్ కుమార్ ఆయా సర్పంచులకు ప్రశంసపత్రాలతో సన్మానించారు.

ప్రాణదాతగా మారిన డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర -వెంకటగిరి: వెంకటగిరి గూడూరు రహదారి బంగారు పేట తెలుగుగంగ కాలువ వద్ద, మార్చి నెల 23వ తేదీ నాడు వెంకటగిరి పట్టణంలోని బొగ్గల మిట్ట. ప్రాంతాన్ని చెందిన గంజి భారతి కుటుంబ సభ్యులతో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు కారుడోరు తగిలి ద్విచక్ర వాహనం అదుపుతప్పి గంజి భారతి అనే మహిళ తలకు తీవ్ర గాయం కావడంతో అదే మార్గంలో ప్రయాణిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ బాధితులను గమనించి గాయపడ్డ వారిని వైద్య సలహాలు అందించి తన కారులో వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారుసకాలంలో డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు స్పందించడంతో ఆ మహిళ ప్రాణాపాయం నుంచి కోలుకుంది.మెరుగైన చికిత్స పొందిన అనంతరం పట్టణంలోని 14 వ వార్డు బోగ్గల మెట్టలోని ఆమె నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆమె యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు స్పందించిన తీరును చూసిన కుటుంబ సభ్యులు ప్రాణదాత సుఖీభవ అంటూ ఆశీస్సులు అందించారు.... సకాలంలో స్పందించి ఆమె ప్రాణాలను కాపాడడంతో ప్రాణదాతగా నిలిచారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఎస్‌హెచ్‌జి సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి

చిత్తూరు డిఆర్‌డిఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలోని స్వయం సహాయక సంఘాలుమండలానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కచ్చితంగా చేపట్టాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. సోమవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక యాక్టివిటీని గుర్తించి సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. స్థానికంగా ఉన్న వనరులు గుర్తించి స్వయం సహాయక సంఘాలు వాటిని సద్వినియోగం చేసుకొని లాభాలు ఆర్జించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో మండలం వారీగా దొరికే పంట ఉత్పత్తులు, చిరు ధాన్యాలు, మిరపకాయలు, చింతపండు టెంకాయ లాంటి వాటిని జిల్లా సమాఖ్య కొనుగోలు చేస్తున్నారు. వీటిపై సంఘాలు దృష్టి పెట్టాలన్నారు కోడి పిల్లలు కూడా గ్రామాల నుండి జిల్లా సమాఖ్య కొనుగోలు చేస్తుందన్నారు ఈ మార్కెటింగ్ సౌకర్యాన్ని సంఘ సభ్యులందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మండల సమాఖ్యలో లాభాల బాటలో సాగే విధంగా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. జిల్లా ఆరోగ్య అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని ఎండల్లో ఎక్కువగా తిరిగితే వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందన్నారు . వీలైనంతవరకు పనులను ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించి బాల్య వివాహాల నివారణకు సంఘాల సభ్యులు చొరవ చూపాలన్నారు. 18 సంవత్సరాలలోపులో ఉన్న బాలికలకు శరీరం ఎదుగుదల ఉండదు. కాబట్టి ఆ సమయంలో గర్భం ధరిస్తే మాత శిశుమరణాలు జరుగుతాయన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐబీడీపీ వెంకటేష్, డిపిఎం పట్టాభి రెడ్డి, బ్యాంకు లింకేజీ డిపిఎం నాగేశ్వరరావు, మార్కెటింగ్ డిపిఎం మధు, సూరి . జిల్లా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న పాలనకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమానికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ శేఖర్రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ప్రభుత్వ అధికారులు అన్న నినాదంతో పాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఎక్కడికి వెళ్లిన ప్రతి నోట జగనన్న మాటే వినిపిస్తున్నాయని గుర్తు చేశారు. అదే విధంగా జీడీనెల్లూరు నియోజకవర్గాన్ని జిల్లాలో ఎక్కడ లేని విధంగా పులివెందల తరహాలో అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. కళత్తూరు నారాయణస్వామిని కూడా వచ్చే ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిపించి జగనన్నకు కానుకగా అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లత, మాజీ మండల కన్వీనర్ ధనంజయ వర్మ, ధన్ రాజ్, పురంధర్. పట్నం ప్రభాకర్రెడ్డి. వెంకటేష్, శ్రీనివాసులు, పయణిరెడ్డి, దామురెడ్డి, ధనశేఖర వర్మ పలువురు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ అభివృద్ధికి రామచంద్రా యాదవ్ లక్ష రూపాయలు వితరణ

విశాలాంధ్ర - పుంగనూరు:-కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ములభాగుల్ తాలూకా భీమాపురం గ్రామ శ్రీ గంగమ్మ దేవత ఆలయ అభివృద్ధికి రాష్ట్ర యువ నాయకులు వ్యాపారవేత్త లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించడంతో ఆయన అబిమాన సంఘం ఆర్సివై టీం సభ్యులు ఆలయ కమిటీకి సోమవారం రోజున అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ సి వై టీం సభ్యులు మాట్లాడుతూ ఆలయ కమిటీ వారు రాష్ట్ర యువ నాయకులు రామచంద్రా యాదవ్ ను ప్రత్యేకంగా కొద్దిరోజుల ముందట ఆహ్వానించడం జరిగింది అందులో భాగంగా ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు ఇస్తామని అప్పుడు హామీ ఇవ్వడంతో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం ఈరోజు నగదును ఆలయ కమిటీ వారికి అందజేశామన్నారు రామచంద్రా యాదవ్ కు ఆర్ సి వై టీం సభ్యులకు ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర- గంగవరం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శివప్రసాద్ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు కాబడిన పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామస్థాయి పరిపాలనలో నాంది పలికిందని పేర్కొన్నారు తద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేరువ అవుతున్నాయని తెలిపారు. గుండుగల్లు సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుపరిపాలన అందించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు పొందిన వారిలో గుండుగల్లు, మామాడుగు, దండపల్లి, గంగ్రాజుపల్లి పంచాయతీలు మండల స్థాయిలో అవార్డులు సాధించాయి. జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు సాధించిన గంగవరం, కొత్తపల్లి పంచాయతీల సర్పంచ్ లను ఈ సమావేశంలో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు మండల పరిషత్ పాలనాధికారి వినోద, మండల స్థాయి అధికారులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దర్శనార్థం అనంతపురం మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి కుటుంబ సభ్యులతో సోమవారం కానిపాకం విచ్చేశారు. వారిని మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, చిగ రపల్లి గణేష్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ ప్రతాపరెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

మైనార్టీ సోదరులకు అండగా ఉంటా: రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర యువ నాయకులు బడుగు బలహీన వర్గాల నేత వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్ ను పట్టణం లోని ముస్లిం సోదరులు సుహేల్ భాష రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తన నివాసానికి ఆహ్వానించడం జరిగింది ఆయన రాకను ఉద్దేశించి ముస్లిం సోదరులు అడుగ డుగున పూలవర్షంతో స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వ్యాపారవేత్త రామచంద్రా యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని రాబోయే రోజుల్లో ముస్లిం సోదరుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలియజేశారు ముఖ్యంగా ఈ పవిత్ర రంజాన్ మాసం లో ముస్లిం సోదరులకు అల్లా ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

చంద్రబాబు లోకేష్ దిష్టిబొమ్మల దగ్ధం

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పద్మశ్రీ సర్కిల్ వద్ద సోమవారం నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ దిష్టిబొమ్మలను ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలోదగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ ఆలోచన ఆశయాలకు అనుగుణంగా దళితులకు మా జగనన్న ప్రభుత్వం అండగా ఉన్నందునే వారంతా ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో ఐక్యంగా ఉన్న దళితులు తమ హక్కుల విషయంలో మీ వైఖరి ఏమిటని చంద్రబాబును అడగడం తప్పా? దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు,లోకేష్ ల తీరును వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి లోకేష్ చంద్రబాబుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగిందన్నారు. అనంతరం చంద్రబాబు లోకేష్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, కౌన్సిలర్లు మండి సుధా,నాగరాజ్, శ్యాంసుందర్ రాజ్,హేమంత్,తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపుతాం దేశాన్ని,రాజ్యాంగాన్ని రక్షించుకుందాం:సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర- జీడీ నెల్లూరు : సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారభేరి సోమవారం గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి. మార్ కొండయ్య ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో లో సిపిఐ జల్లా కార్యదర్శి యస్ నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, లు మాట్లాడుతూ మోడీని గద్దె దించండి -దేశాన్ని రక్షించండి ప్రచార కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వాం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిని నిర్బంధాలు, కేసులు నమోదు చేయడం నిర్బంధించడం చేస్తున్నారు. దేశ సంపదను ఆదానికి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లో ముంచారు. ధనిక దేశం పేద ప్రజలుగా మార్చారు. కోట్లాదిమంది ప్రజలు పెరుగుతున్న ధరలు భరించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళుతున్నారు. మోడీ అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న సీపీఐ, సిపిఎం చేసే ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నది. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికోసం మీరు చేస్తున్న కార్యక్రమం అభినందనీయమని ప్రజల నుండి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి. మార్కొండయ్య, సిపిఐ మండల నాయకులు ఏ. జయరాం,, ఎం.రవి, పి. రఘు, కోదన్ రెడ్డి, సుబ్రమణ్య రెడ్డి, సిపిఎం నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతతో ప్రజలకు సుపరిపాలన

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 30 వార్షిక పంచాయతీ రాజ్ దివాస్ వేడుకలు ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతిపిత మహాత్మ గాంధీ, నవభారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలంకారణ చేసి నివాళులు అర్పించారు అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు పంచాయతీ రాజ్ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ప్రతిజ్ఞను చేసారు. కార్యక్రమంలో ముఖ్యఅథిధులుగా పాల్గొన్న మండల అధ్యక్షులు ఎస్.రెడ్డప్ప, జిల్లా ప్రాదేశిక సభ్యురాలు శ్రీమతి జి. సుష్మ కీర్తి బాగారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతతో ప్రజలకు సుపరిపాలన, మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అమ్మిరాజుపల్లి ఏ.ఎన్.ఎం హరిప్రియ, కానిస్టేబుల్ వెంకటరెడ్డి, తుర్లపల్లి పారిశుధ్య కార్మికుకు జె. వెంకటప్పను ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ కేటగిరిలో ఉత్తమ సేవలు కనపర్చిన పంచాయితీ సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా ఉత్తమ సేవ పురష్కారానికి ఎంపికైన రాయలపేట, ముత్తుకూరు సర్పంచులు ఆవుల అరుణ, వెంకట భార్గవులను సమావేశం ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతిని ఉద్దేశించి రాష్ట్ర బాషా హిందీలో ఇచ్చిన సందేశాన్ని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ తెలుగులో తర్జుమాచేసి వినిపించడం హైలైటుగా నిలిచింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాగారెడ్డి, ఉపాధ్యక్షులు జీడీ బాబు, ప్రాధమిక సహకార సంఘం చైర్మన్ ఓబులురెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ బోర్డు చైర్మన్ వెంకటరమణ రెడ్డి, పరిపాలన అదికారి ఆర్.భాస్కర, జేసీఎస్ మండల కన్వీనర్ డి. పృధ్వినాథ్, వివిధ గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పుంగనూరు:-జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీజీ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడడం వలన గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి అవకాశం ఏర్పడిందని తెలియజేశారు పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు ఈ వ్యవస్థ ఏర్పడడం వలన అనేకమంది ప్రజాప్రతినిధులకు రాజకీయ అవకాశం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కినాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ ఎంపీపీ నరసింహులు నాయకులు జయరాం రెడ్డి ఎంపీడీవో రాజేశ్వరి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామభద్ర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - గంగవరం:మండలంలోని గుండుగల్లు గ్రామంలో వెలసిన కోదండ రామభద్రస్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 25వ తారీకు నుండీ మే నెల 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - వి. కోట: మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ యువరాజ్ గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ యువరాజ్ మాట్లాడుతూ దేశానికి పట్టు కొమ్మలు పల్లెలన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి శర వేగంగా జరుగుతోందన్నారు. భారత రాజ్యాంగం గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసేందుకు వాటిని 'స్వపరి పాలన సంస్థలు' గా స్థాపించిందన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ సంస్థల ద్వారా ప్రజలకు అవిశ్రాంతంగా సేవ చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్,ఏపివో అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని సాధిద్దాం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని సాధిద్దామని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు.పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో సుగుణమ్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులను సకాలంలో పూర్తిచేసి సంపూర్ణ పూర్తిస్థాయి అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎందుకు అందరూ సమైక్యంగా కృషి చేయాలన్నారు. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని సాధిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్దరామయ్య, జెఈ రామకృష్ణ నాయక్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణమ్మ, జూనియర్ అసిస్టెంట్ గిరిబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఏపీవో షౌకత్ అలీ, జె ఈ కృష్ణయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కత్తితో దాడి... ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ కుమ్మర పల్లెలో ఆదివారం రాత్రి దారుణం భూ తగాధలతో నలుగురిని కత్తితో నరికిన ఇద్దరు ఒకరి పరిస్థితి విషమం ముగ్గురికి తీవ్ర గాయాలు భూ సమస్య కారణంగా గోవిందప్పచారి, గుర్రప్ప చారి అన్నదమ్ములు వీరు ఇరువురి వ్యవసాయ భూముల్లోకి వెళ్లే దారి సమస్య దారి కోసం ఘర్షణఅన్న గోవిందాచారి తమ్ముడు గుర్రప్పచారి కుటుం బాల కల హాల నేపథ్యంలో గొడవ కత్తితో దాడి చేయడంతో ఒకరి పరిస్థితి విష యం ముగ్గురికి తీవ్ర గాయాలు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఐరాల ఎస్సై వెంకటేశ్వర్లు.

కుప్పంలో చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీ సాధిస్తారు

- టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి ధీమా

విశాలాంధ్ర-వెదురుకుప్పం: కుప్పం నియోజక వర్గంలో ఈ సారి చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తమ సాక్షి ఛానెల్ స్ట్రెయిట్ టాక్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చంద్రబాబును ఓడిస్తామని బీరాలు పలకడం హాస్యాస్పదం అన్నారు. జగన్ బొమ్మ పెట్టుకుని గెలిచానని చెప్పుకునే స్వామి, రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 లోక్ సభ స్థానాలకు టిక్కెట్లు ఇచ్చే చంద్రబాబుకు సవాలు విసరడం విడ్డూరం అన్నారు. ఈసారి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 స్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని చెప్పారు. 1983,1994 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు. జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, రోజా రాజకీయ జీవితాలు ముగిసిపోతాయని చెప్పారు. ఇప్పటికైనా నారాయణ స్వామి స్థాయి, స్థితి మరచి మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. జగన్ దృష్టిలో పడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు నవ్వుతారని చెప్పారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు అవినీతి పనులు చేయడం తప్ప సాధించిన అభివృద్ధి ఏదైనా ఉంటే చెప్పాలని నిలదీశారు. జిల్లా నుంచి ప్రతి నిత్యం కోట్లాది రూపాయల విలువ చేసే ఎర్ర చందనం, గ్రానైట్, ఇసుక అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నదని ఆరోపించారు. దీని వెనుక అధికార పార్టీ నేతల హస్తం, అవినీతి అధికారుల అండదండలు ఉన్నాయని సుధాకర్ రెడ్డి విమర్శించారు.

వేటగాళ్ళు పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు



విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండలంలో పంట పొలాల్లో అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై లోకేష్ హెచ్చరించారు. విద్యుత్ తీగలు అమర్చడం వల్ల ఎవరైనా గాయపడినా లేదా మరణించినా అమర్చిన వారి పై రౌడీ షీట్స్ తెరవబడుతాయన్నారు. చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, ఆదేశానుసారం,నగరి ఎస్డీపిఓ పంట పొలాలలో విద్యుత్ తీగలు అమరుస్తున్న వారికి కొన్ని హెచ్చరికలు జారీ చేసారన్నారు. ఈక్రమంలో చిత్తూరు జిల్లాలో కొంత మంది వేటగాళ్ళు పంట పొలాల్లో అడవి పందులన, ఇతర అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలను అమరుస్తున్నారు. దాని వలన రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్ళే రైతులు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి అమాయకులైన రైతులు అకాల మరణం చెందుతున్నారు. ఈ విషయమై పంట పొలాలలో ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చిన, వాటి వలన ఎవరైనా గాయపడినా లేదా మరణించినా.. అందుకు బాద్యులయిన వారి పై 304 ఐపిసి సెక్షన్ కింద చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అన్నారు. ఎవరైనా విద్యుత్ తీగలు వేట కోసం అమర్చితే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మండలంలో మూడు ఉత్తమ పంచాయతీలు

ప్రశంసలు అందుకున్న సర్పంచులు



విశాలాంధ్ర - వి. కోట : మండలంలో మూడు పంచాయతీలకు ఉత్తమ ప్రశంసలు అందాయి. సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థల పాలనలో భాగంగా గ్రామ పంచాయతీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కల్పించే మౌలిక సదుపాయాలు, గ్రామాల్లో చేసే అభివృద్ధితో పాటు గ్రామ పాలకుల సేవలను గుర్తించి అందించే పురస్కారాలలో భాగంగా మండలంలో మూడు పంచాయతీలకు ఉత్తమ పురస్కారాలు దక్కాయి. అందులో మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతీతో పాటు పెద్ద భరిణేపల్లి పల్లి, కుంభార్లపల్లి పంచాయతీ లు ఉన్నాయి. కాగా వి. కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ, పెద్ద భరిణేపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, కుంభార్లపల్లి పంచాయతీ సర్పంచ్ కె. ఎస్. సుభాష్ కుమార్ లు జిల్లా కేంద్రంలో కలెక్టర్ షకిలి సమ్మోహన్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు,జెడ్పీ సిఇఓ ప్రభాకర్ రెడ్డి ల చేతుల మీదుగా ఉత్తమ సర్పంచులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి తో పాటు మరిన్ని సౌకర్యాల కల్పనకు మాపై బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపిపి యువరాజ్, ల సహకారం తో అభివృద్ధి లో మరింత ముందుంటామన్నారు అలాగే ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా వి. కోట మేజర్ పంచాయతీ కార్యదర్శి యాదవపతికి ప్రశంసాపత్రం అందజేశారు.

ఉచిత కంటి పరీక్ష శిబిరం

విశాలాంధ్ర - ఐరాల : అవార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి వై.యస్.గేట్ ప్రాధమిక పాఠ శాల నందు,ఐరాల మండల కేంద్రంలో మరియు పొలకల భారతంమిట్ట మూడు ప్రాంతాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని అవార్డ్స్ సంస్థ కార్యదర్శి కే.రవికుమార్(అవార్డ్ రవి) ప్రారంభించారు.

బోయి కొండ గంగమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఉండే లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆల ఈవో పర్వేషణలు లెక్కింపు నిర్వహించారు ఉండి దొర 50 లక్షల 93859 నగదు 42 గ్రాములు బంగారు 300 గ్రాములు వెండి వచ్చినట్లు మదనపల్లి ఇన్స్పెక్టర్ శశి కుమార్ తెలిపారు రణభేరి గంగమ్మ గుడి ఉండి ద్వారా కూడా 33 వేల 676 నగదు వచ్చినట్లు తెలిపారు ఉండి లెక్కింపుకు ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది చౌడేపల్లి పోలీస్ శాఖ వారు చౌడేపల్లి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వంటకాల ప్రదర్శన

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మండలం లోని మహిళాసమాఖ్య వెలుగు కార్యాలయంలో సోమవారం చిరుధాన్యాల తో చేసిన వివిద రకాల వంటకాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియం కవిత మాట్లాడుతూ చిరుదాన్యాల తో చేసిన వంటకాల ఉపయోగాలు గురించి వివరించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రావు,తహసిల్దార్ పుల్లారెడ్డి, ఎపిఓ ఇందు,వెలుగు కార్యాలయ సిబ్బంది,జెడ్పిటిసి సభ్యులు సుకుమార్,ఎంపీపీ నాగరాణి,వైకాపా మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి,బట్టే సుబ్రమణ్యం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు లాగితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పాలసముద్రం : పంట పొలాల చుట్టూ వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎవరైనా విద్యుత్ తీగలు లాగితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సురేష్ అన్నారు ఆయన సోమవారం నాడు పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలాలకు విద్యుత్ తీగల లాగుతున్నారని దీనివల్ల ప్రజలు దీన్ని గమనించుకోకుండా తీగలు తొక్కడం వల్ల ప్రాణ నష్టం ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందని ఉన్నందువల్ల ఎవరు కూడా తీగలు లాగడం వంటివి చేయకూడదని అలా ఎవరైనా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ కు సన్మానం

విశాలాంధ్ర- పలమనేరు : 1998 న డీఎస్సీ వాసిన వారికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడం జరిగిందనారు. ఇందులో భాగంగా మన మండలంలో 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు 9 మంది జాయిన్ అవడం జరిగిందనారు. వారు సోమవారం అందరు కలసి పలమనేరు మండల విద్యాశాఖధికారిని పి లీలరాణి గారిని సన్మానించడం జరిగిందన్నారు.అలాగే 1998 డిస్సీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేమందరం విద్యార్థులకు బాగా విద్యా బోధన చేసి మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు తెచ్చుకోనేలా కృషి చేస్తామని ఎంఈఓ కి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓపి.లీలరాణి1998డిస్సీ ఉపాధ్యాయులు ఎంఆర్సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు, పులిచెర్ల సర్పంచులకు ఉత్తమ అవార్డులు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ సర్పంచ్ ఎన్. ఏ షూకూర్, పులిచెర్ల సర్పంచ్ రాణెమ్మ జిల్లాస్థాయి ఉత్తమ సర్పంచులుగా అవార్డు అందుకున్నారు. చిత్తూరులో సోమవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ షన్మోహన్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు నుంచి సర్పంచులు అవార్డు అందుకున్నారు.

ద్విచక్ర వాహనాలు చోరీలు చేసే వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర ఐరాల : పూతలపట్టు మండలంలో పలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న వ్యక్తిపై ప్రత్యేకంగా పెట్టిన పూతలపట్టు పోలీసులు చిత్తూరు జిల్లా ఎస్పీ, డిఎస్పి, సి.ఐ. ఆదేశాల ప్రకారం ప్రత్యేక బృందం ఏర్పాటు నెల్లూరు జిల్లా ముదివర్తి పాళ్యం చెందిన దొడ్ల సంతోష్ గతంలో ఇతను పాత నేరస్థుడు నెల్లూరు జిల్లాలో పలు ద్విచక్ర వాహనలు చోరీకి పాల్పడిన వ్యక్తి ఇతనిపై పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు గత రెండు సంవత్సరాల క్రితం బెయిల్ పై బయటకు వచ్చి పూతలపట్లు లో ఐటీసీఎల్ కంపెనీలో మేస్త్రి పూతలపట్టు నివాసం ఉంటూ పూతలపట్టు, తిమ్మిరెడ్డిపల్లి, పి. కొత్తకోటలో చుట్టుపక్కల గ్రామాల్లో మేస్త్రి పని చేస్తూ తనకి అవకాశం కలిగినప్పుడల్లా సింగల్ గా ఉన్న ద్విచక్ర వాహనాన్ని చోరీకి పాల్పడుతున్న సంతోష్ మూడు ద్విచక్ర వాహనం స్వాధీనం సంతోషం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన పూతలపట్టు హెడ్ కానిస్టేబుల్ మనోహర్ రెడ్డి, ముక్తి, పూతలపట్టు ఎస్సై హరిప్రసాద్.

ఎమ్మెల్యేచే పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలమనేరు: తిరుపతి గంగమ్మ జాతర పోస్టర్ ను పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ డైరెక్టర్లతో కలసి పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రసిద్ధిగాంచిన తిరుపతి శ్రీ గంగమ్మ జాతరకు అత్యంత వైభవంగా నిర్వహించాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని తెలిపారు.మంగళవారం వేణుగోపాల స్వామి గుడి వద్ద నుండి పసుపు నీళ్లతో మారెమ్మ గుడి వద్దకు తీసుకువచ్చి మారమ్మ దేవాలయం గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,ఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి,బాబు,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం కప్ టోర్నమెంట్ కు వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన, రవాణా ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : 2022-23 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏ.పి సి.ఎం కప్ టోర్నమెంట్‌ను 1 మే 2023 నుండి 05 మే2023 వరకు తిరుపతిలో పురుషులు మరియు మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్నామని, ఏపీ సీఎం కప్ టోర్న మెంట్‌కు వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన, రవాణా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, తిరుపతి కె.వెంకటరమణారెడ్డి తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, మరియు డిగ్రీ కళాశాల, ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీఆర్ట్స్ డిగ్రీ కళాశాల, ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో కలెక్టర్ మాట్లాడుతూ సిఎం కప్ టోర్నమెంట్ కు 13 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు 2685 మంది, మహిళలు 2314 మంది వెరసి మొత్తం 4999 మంది క్రీడాకారులు హాజరు అవుతారని, అందులో ప్రతి జిల్లా నుంచి 178 మహిళలు, 179 పురుషులు వెరసి మొత్తం 357 మంది ఉమ్మడి 13 జిల్లాల నుండి హాజరవు తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాటు ఉండాలని అందుకొరకు సీఈవో సెట్విన్ సమన్వయం చేసుకుని సీఎం కప్ పోటీలకు వచ్చే వారికి సరియైన వసతి సదుపాయాలు, త్రాగునీరు, బ్లాంకెట్స్, కార్పెట్లు, భోజన వసతి, రవాణా ప్రణాళికలు సిద్ధం కావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సిఈఓ సెట్విన్ మురళి కృష్ణ రెడ్డి, చీఫ్ కోచ్ సయీద్ సాహెబ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మళ్లీ జగన్ కే పట్టం కడతారు

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నాలుగేళ్ల వ్యవధిలోనే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లేని అభివృద్ధి చేశారని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో బియ్యపు మధు మాట్లాడారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రజలు జగన్ కు మద్దతుగా మిస్డ్ కాల్ ఇచ్చారన్నారు. దీనిని బట్టి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మళ్లీ జగన్ కే పట్టం కడతారని తేలిపోయిందన్నారు. ప్రజలు చైతన్యవంతులు అయినందునే ఇది సాధ్యమైందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో జగన్ కు ప్రజల నుంచి ఈ ఆదరణ లభిస్తోందన్నారు. రోడ్లు, భవనాలు నిర్మించినంత మాత్రాన అది అభివృద్ధి కాదన్నారు. ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండటం అభివృద్ధి అని బియ్యపు మధు అభిప్రాయపడ్డారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. పల్లెల్లో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమకు స్వాగతం పలుకుతున్నారని ఆయన తెలిపారు. జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ఫలితంగానే తమకు ఈ ఆదరణ లభిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తిలో అభివృద్ధి చేసి ఉంటే... ఇపుడు తాము చేయాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న సెల్ఫీ ఛాలెంజ్ కు అర్థం లేదన్నారు. వారి హయాంలో ఎందుకు అభివృద్ధి చేయలేదో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. సుధీర్ రెడ్డి తనను రాజాతో పోల్చుతున్నారని... ఆయన చెప్పినట్లు తాను నిజంగానే ప్రజలకు సేవ చేసే రాజా అన్నారు. తనలాగా ప్రజలకు ఎవరూ సాయం చేయలేదన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆయన వీరప్పన్ తో పోల్చారు. బొజ్జల హయాంలో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి... తాము అభివృద్ధి చేసినట్లు చెప్పడం హాస్యాస్పద మన్నారు. తాను మాత్రం అన్ని అభివృద్ధి పనులు సొంత నిధులతో చేస్తున్నట్లు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. టీడీపీ హయాంలో పేదలు ఎవరూ సంతోషంగా లేరన్నారు. అప్పట్లో వారు వ్యవస్థలు అన్నీ నాశనం చేశారని ఆయన విమర్శించారు. బొజ్జలను నమ్ముకుని ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయన్నారు. వారంతా ప్రస్తుతం తన వద్దకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కొవిడ్ వేళ తాను ప్రజలకు సాయం చేస్తుంటే... బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎక్కడకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన కుటుంబంలోనే ఓ హత్య చేశారని... ఈ ఘటనపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన ప్రకటించారు. వివేకానందరెడ్డి హత్యపై తెలుగుదేశం వారు విమర్శలు చేసేటపుడు... ఆ పార్టీ నేతలు చేసిన హత్యలపై తామెందుకు విమర్శలు చేయకూడదని ఆయన ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ప్రజలు చాలా తెలివైన వారని... తగిన సమయంలో వారు తగు నిర్ణయం తీసుకుని ద్రోహులకు బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, గుమ్మడి బాలకృష్ణయ్య, బుల్లెట్ జయశ్యామ్, పగడాల రాజు, పసల సుమతి, రుష్యేంద్రమణి, ఢిల్లీ బాబురెడ్డి, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

వాగవేడు దళితులకు సాగు భూమి పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వాగవేడు దళితులకు సాగు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి మించల శివకుమార్ డిమాండు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... వాగవేడు దళితులు సుమారు 30ఏళ్లుగా 98 ఎకరాల ప్రభుత్వ భూమిలో వర్షాధార పంటలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ భూమికి సాగు పట్టాలు ఇవ్వాలని ఎంతో కాలంగా అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పటికీ స్పందించక పోవడం బాధాకర మన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి దళితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అనంతరం శ్రీకాళహస్తి ఇన్ ఛార్జి తహసీల్దారు రూప్ చంద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, బలరామయ్య, గురవయ్య, వెంకయ్య, సుబ్బమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగసభకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - నాయుడుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 5వ తారీఖున నాయుడు పేటకు రానున్నట్లు తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు,సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి బహిరంగ సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేశారు. నాయుడుపేట పట్టణం నడిబొడ్డులో ఉన్న ఏ.ఎల్.సి.ఎం.గ్రౌండును అన్ని విధాలుగా అనువుగా ఉన్నట్లు నాయకులు గుర్తించారు. ఇందుకు అనుమతులు చర్చికి సంబంధించిన వారి వద్దనుంచి తీసుకున్నట్లు వారుతెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి,రూరల్ మండలం అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి వసల గంగాప్రసాద్, నియోజకవర్గ రైతు ప్రధానకార్యదర్శి వేంపల్ల వెంకటేశ్వర్లు, కొండూరు ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విద్యాసంస్థల అభివృద్ధికి చర్యలు

తిరుపతి ఐఐటి అభివృద్ధి కోసం కృషి : కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశంలోని అన్ని కేంద్ర విద్యా సంస్థలను అధునాతనంగా అభివృద్ధి చేసేందుకు, విద్యార్థులను కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేసి, మేక్ ఇన్ ఇండియా లో భాగంగా స్వదేశీ కరణతో భారత దేశమును అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశ్యంతో కేంద్ర విద్యాసంస్థల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మాత్యులు దేవుసిన్హ్ చౌహాన్ తెలిపారు. కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మాత్యులు దేవుసిన్హ్ చౌహాన్ సోమవారం తిరుపతి ఐఐటి నందు స్థానిక నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కోలా ఆనంద్ కుమార్‌తో కలసి ఇనిస్టిట్యూట్ మొత్తం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 2016 సంవత్సరం నుంచి ఈ ప్రాంతం నందు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఇనిస్టిట్యూట్ యొక్క డైరెక్టర్ ను కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జీ దేశంలోని అన్ని కేంద్ర విద్యా సంస్థలను అధునాతనంగా అభివృద్ధి చేసేందుకు మరియు విద్యార్థులను కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేసి, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా స్వదేశీకరణతో భారత దేశమును అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశ్యంతో కేంద్ర విద్యాసంస్థల అభివృద్ధి కోసం చర్యలో భాగంగా ఐఐటి ని పర్యటించడం జరిగిందని తెలిపారు. తిరుపతి ఐఐటి సంస్థకు అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తుందని చెప్పారు. తదుపరి ప్రతి బ్లాకులు బాలుర, బాలికల వసతి గృహాలు, క్లాసు రూమ్ బ్లాకులు, లాబ్స్, గ్రంధాలయం, ప్లే గ్రౌండ్‌లను ఇనిస్టిట్యూట్ లోని ప్రతి అంశా లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంస్థకు అవసరమైన నిధులు మంజూరుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తిరుపతి ఐఐటి. అభివృద్ధి కోసం కృషి చేయడానికి సిద్ధముగా ఉన్నారని తెలిపారు. మంత్రి పర్యటనలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర పార్టీ నేతలు భానుప్రకాష్ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, సామంచి శ్రీనివాసులు, ఎస్. ముని సుబ్రమణ్యం, రేణిగుంట మండల ఇంచార్జ్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, ధర్మారెడ్డి బొబ్బిలిరెడ్డి, వర ప్రసాద్, కుప్ప ప్రసాద్, కొండేటి గోపాల్, మార్ధాల రమేష్, గునకల వెంకటసుబ్బయ్య, కేతినేని బాలాజీ నాయుడు, భరత్ కుమార్, రవి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల నుండి మా చెరువును మా గుంటను కాపాడండి

- అనకవోలు గ్రామ ప్రజలు కలెక్టర్ గారికి విన్నపం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం ఆనకవోలు గ్రామ ప్రజలు కలెక్టర్ గారి ఆఫీసు ముందు ఈరోజు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి జై భారత్ సమస్త ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి లోకనాథం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్యలు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి జై భారత్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి లోకనాథం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్యలు, మాట్లాడుతూ, అనకవోలు గ్రామం ప్రజలు రైతులు ఈరోజు ఈ ఎర్రటి ఎండలో రోడ్డుమీద నిలబడి ధర్నా చేయడానికి కారణం అనకవోలు గ్రామ పెత్తందారులు. అయిన ఒట్టికుండల శేఖర్ నాయుడు, బతెయ్య నాయుడు, అనే పెత్తందారులు. అక్కడ ఉన్న చెరువు పరంబోకు భూమి సర్వే నంబర్, 207 9 ఎకరాల, 60 సెంట్లు, భూమిని దానికి ఎగువ ఉన్న, గుంట పరంబోకి ప్రభుత్వ భూమి, సర్వే నంబర్ 203లో 13 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడమే కాకుండా, ఆ చెరువు కింద పంట పెట్టుకునే రైతులకు నీరు రాకుండా కట్ట తవ్వి కాలవ గట్టు పూడ్చి వేయడం జరిగింది. ఆగ్రామ ప్రజలు, రైతులు, ఇది ఏమి అన్యాయము అని అడిగితే, మీకు ఎక్కడ దిక్కుంటే అక్కడ చెప్పుకోండి, ఈ భూమి మొత్తం మాభూమి అని ఆ నాయుడు దురుసుగా మాట్లాడడం, గ్రామ ప్రజలకు దిక్కుతోసని పరిస్థితి కల్పించాడు, శేఖర్ నాయుడు పైన ప్రభుత్వ అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి భూ కబ్జా చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకొని అనకవోలు గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తరువాత కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ గారికి వినతి సమర్పించారు అందుకు కలెక్టర్ గారు స్పందించి రైతులకు హామీ ఇవ్వడం జరిగింది నేను మీ మండలం ఎమ్మార్వో తో ఆర్డిఓ తో మాట్లాడి మీకు తగి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకు రైతులు కూడా కలెక్టర్ గారి మాటలకు సంతోషం వ్యక్తం చేసి మాకు తగు న్యాయం చేయాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జై భారత్ కార్యకర్తలు, అనకవోలు రైతులు , జి వెంకటసుబ్బయ్య, బి శేఖర్, వి.మణి, ఎం.సుబ్రహ్మణ్యం, కే.నాగయ్య, వి.బలరామయ్య, వి.సుబ్రహ్మణ్యం, వసంతమ్మ, పోలమ్మ, పద్మమ్మ, లక్ష్మమ్మ, మోహన్, అమ్మని, జై భారత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో -టీటీడీ

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతిలో టీటీడీ భక్తుల కోసం సేవలందిస్తున్న వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అత్యవసర సర్వీసుల కిందకు వస్తాయి. కాబట్టి వీరు ఆందోళన కు దిగడానికి ముందుగానే యాజమాన్యానికి తెలియజేయాలి. అలాకాకుండా భక్తులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి 24 గంటల్లోగా వీరు తమ విధుల్లో చేరక పోతే యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అంతే కాకుండా ఈ విషయమై టీటీడీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు సోమవారం తొట్టంబేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిపారు. తొట్టంబేడు మండలంలో 27 పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి... ఆదర్శంగా నిలిచిన పంచాయతీ కార్యదర్శులను సన్మానం చేయడంతో పాటు... ఆయా గ్రామ సర్పంచుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల సేవలను ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలపై పోరాటంలో ఏ.ఐ.ఆర్.ఎఫ్. కృషి ఎనలేనిది : విజయకుమార్

విశాలాంధ్ర - రేణిగుంట : ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్) 100 వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రేణిగుంట క్యారేజీ రిపేరు వర్క్ షాప్ (సి.ఆర్.ఎస్) బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ మాజీ కార్యదర్శి ఆర్ ఎం. విజయకుమార్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశ రైల్వే కార్మికుల అభివృద్ధికి (ఏఐఆర్ఎఫ్) సంస్థ ఎంతో కృషి చేసిందని అన్నారు. గడిచిన 99 సంవత్సరములు ఏఐఆర్ఎఫ్ ఆర్గనైజేషన్ రైల్వే కార్మికుల కోసం పోరాటాలు, త్యాగాలు, చేసిన నాయకులను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవడం మన కనీస బాధ్యత అని పేర్కొన్నారు. 1924 వ సంవత్సరం ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ఏర్పాటుకు అప్పటి మహనీయులు చంద్రిక ప్రసాద్, ముకుంద లాల్ సర్కార్, వివి, గిరి, జోషి , జమునా దాస్ మెహతా, గురుస్వామి, లోక నాయక్ జయప్రకాష్ నారాయణ , పీటర్, ప్రియ గుప్తా, జార్జ్ ఫెర్నాన్డస్, ఎందరో మహానుభావుల వీర త్యాగాలతో ఏఐఆర్ఎఫ్ ఎర్రజెండాలతో కార్మికులకు ఎనలేని సేవలు చేసి భాగస్వాము లైనందుకు రైల్వే కార్మికులు గర్వపడాలని తెలిపారు. జయప్రకాష్ నారాయణ కార్యాచరణ క్యాలెండర్ డే, కార్మి కుల బోనస్, మహిళలకు అత్యంత విలువైన కాన్పులకు వేతనంతో కూడిన సెలవులు, లోకో రన్నింగ్ స్టాఫ్ హక్కులకు ఇలా అనేక విజయాలు సాధించడం ఆనాటి నాయకుల ఘనతే నని విజయకుమార్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ఏడవ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన కామ్రేడ్ శివగోపాల్ మిశ్రా నేతృత్వంలో అనేక కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. కోవిడ్ సమయంలో రైల్వే కార్మికులకు నిలిపివేసిన డిఏ ను పునరుద్ధించడానికి, జనరల్ సెక్రటరీ కృషి చేస్తున్నారని తెలిపారు.

నదిలో దూకిన ప్రేమ జంట

- రెస్క్యూ చేసి కాపాడిన పోలీసులు



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పెళ్లి బంధంతో ఒక్కటి కాలేక పోయాం.. కనీసం చావులోనైనా ఒక్కటవ్వుదామని నదిలో దూకి ఆత్మహత్యా యత్నం చేసిన ప్రేమ జంటను పోలీసులు ప్రాణాలతో కాపాడారు. వివరాల్లోకి వెళితే... శ్రీకాళహస్తి మం డలం చుక్కల నిడిగిల్లు గ్రామానికి చెందిన వేణు(26)... శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన బిందుశ్రీ(22) ప్రేమించుకు న్నారు. వారి ప్రేమను పెద్దలు అంగీక రించ లేదు. అంతేగాకుండా వారికి వేర్వేరుగా పెళ్లిళ్లు చేశారు. దీంతో మనస్థాపానికి గురైన వేణు, బిందుశ్రీ పెళ్లి బంధంతో కాకున్నా... చావులో నైనా ఒక్కట వ్వుదామని భావించి ఆదివారం అర్ధరాత్రి జలవినాయకుడి గుడి సమీపంలోని స్వర్ణముఖి నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికులు గమనించి 100కు డయల్ చేసి వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ రవి బృందం రోప్ సాయంతో రెస్క్యూ చేసి ప్రేమ జంటను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. బురద, మురుగుతో నిండిన ఈ రెస్క్యూ లో కానిస్టేబుల్ కన్నయ్య తన ప్రాణాలకు తెగించి ప్రేమ జంటను కాపాడటం గమనార్హం. ప్రేమ జంటకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి తదనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ రెస్క్యూ లో కానిస్టే బుల్ కన్నయ్యతో పాటు గిరిబాబు, మునీంద్ర కూడా పాల్గొన్నారు. ప్రాణాలకు తెగించి ప్రేమ జంటను కాపాడిన కన్నయ్య బృందాన్ని తల్లిదండ్రులతో పాటు ప్రజలు కూడా అభినందించారు.

పిళ్లారి బత్తినయ్య దాతృత్వం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, బాలాజీ హెరాం నీడ్స్ అధినేత పిళ్లారి బత్తినయ్య తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో వున్న విశాలాక్షి నగర్ లో సోమవారం ఆయన దాదాపు వందమంది నిరుపేదలకు చీరలు, పంచెలు, టవల్స్ ఉచితంగా పంపిణీ చేసి తన దానగుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిళ్లారి బత్తిన య్య మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో భగవంతుడిచ్చిన దానిలో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేపడతా మన్నా రు. నిరుపేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అవసరాలను సకాలంలో తీర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, రాజశేఖర్, పుట్టారెడ్డి, సోము, మౌలాలి, జాకబ్, మణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు సద్వినియోగం చేసుకోండి

-ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొట్టంబేడు మండలం ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి కోరారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. సురక్ష బీమా యోజన కోసం రూ.20లు, జీవన జ్యోతి బీమా యోజన కోసం రూ.436లు చెల్లించవలసి ఉంటుందన్నారు. సురక్ష బీమా యోజనకు దరఖాస్తు చేసుకోవడానికి 18-70ఏళ్ల మధ్య వయస్కులు అర్హులని ఆయన తెలిపారు. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఆ బీమాకు అర్హులన్నారు. ప్రతి సంవత్సరం ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంకు ఖాతా నుంచి చెల్లించబడుతుందని ఆయన చెప్పారు. ప్రమాద వశాత్తు సంభవించిన అంగ వైకల్యానికి కూడా ఈ బీమా వర్తిస్తుందన్నారు. రూ.20లు బీమా చెల్లిస్తే ప్రభుత్వం రూ.2లక్షలు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. బీమా కాలపరిమితి ప్రతి యేటా జూన్ 1 నుంచి మే 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఇక జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి దరఖాస్తు చేయాలంటే 18-50ఏళ్ల మధ్య వయసు ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులన్నారు. దీనికి కూడా ప్రతి యేటా ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంకు ఖాతా నుంచి చెల్లించబడుతుందన్నారు. ఈ బీమా సంవత్సర కాలపరిమితి జూన్ 1నుంచి మే 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని తరుణాక్షరెడ్డి కోరారు. ఇక గ్రామ సచివాలయాల్లో పని చేసే వెల్ఫేర్ అసిస్టెంట్లు 0-5ఏళ్ల మధ్య వయసు పిల్లల వివరాలు నమోదు చేసే సమయంలో వారి తల్లిదండ్రుల ఫోన్ నంబరుకు బదులు... వెల్ఫేర్ అసిస్టెంట్ల ఫోన్ నంబరు నమోదు చేస్తున్నందున ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ తప్పిదం వలన పిల్లల వివరాలు డబుల్ ఎంట్రీ అవుతున్నాయని తరుణాక్షరెడ్డి తెలిపారు. ఇకపై వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈ తప్పిదం చేయకుండా పిల్లల తల్లిదండ్రుల ఫోన్ నంబరు మాత్రమే నమోదు చేయాలన్నారు. ఈ నిబంధన ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇక స్పందనలో వచ్చే అర్జీలు రిజిస్టరులో తప్పకుండా నమోదు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు స్పందన అర్జీలు స్వీకరించాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

గిరిజనుల ఇల్లు బదులు గుడులకు అడ్డంగా గోడ కట్టొద్దు : సిపిఐ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా సత్తి వేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం పాండూరు పంచాయతీ ముట్టంగి తిప్ప గిరిజన కాలనీకి శివుని గుడికి బదులుకు అడ్డంగా చెన్నైపురావస్తు శాఖ వారు ప్రహరీ గోడ నిర్మించడానికి జెసిబి టిప్పర్ లో ఇతర యంత్ర సామాగ్రిని తీసుకొని సోమవారం ఉదయం రాగా సిపిఐ నాయకులు గిరిజన అడ్డుకొని తిప్పి పంపడం జరిగింది అనంతరం గిరిజనులు సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం ధర్నా పోరాటం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ 1947లో ప్రభుత్వం పురావస్తు శాఖ వారికి 65 ఎకరాల భూమిని కేటాయించిందని భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు తమిళనాడుకు చెందిన పంకజం కుమార్ కు పురావస్తు శాఖ కాంట్రాక్ట్ ఇచ్చిందని గోడ కట్టే తీరుతామని కాంట్రాక్టర్ పంకజం కుమార్ కు సంబంధించిన మనుషులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి గిరిజనులు పేదలపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని చిన్ని రాజ అన్నారు. ఇటీవల సూళ్లూరుపేట ఆర్డీవో గారు పురావస్తు శాఖ కు కేటాయించారు అనబడే అనబడే భూములను గ్రామంలోని అంగన్వాడి మరియు ప్రాథమిక పాఠశాల ఇటీవల ప్రభుత్వం కేటాయించిన జగనన్న ఇళ్ల కాలనీ డంపింగ్ యార్డ్ గిరిజన కాలనీ సుబ్బానాయుడు కండ్రిక గ్రామం క్షేత్రస్థాయిలో పరిశీలించి తిరుపతి కలెక్టర్ గారికి నివేదిక సమర్పిస్తామని తిరుపతి కలెక్టర్ గారు ప్రభుత్వానికి తెలియజేసి తదుపరి ఉత్తర్వులు అనంతరమే పురావస్తుశాఖ వారికి భూములు కేటాయించేది లేనిది జరుగుతుందని అప్పటివరకు ఇక్కడ ఎలాంటి పనులు చేయవద్దని గిరిజనులు ప్రభుత్వ వారి దగ్గరు ఒడి అసైన్మెంట్ పట్టాలు పొందిన పేదలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిశ్చింతగా ఉండని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఈరోజు మళ్లీ పురావస్తు శాఖ వారిచే కాంట్రాక్ట తీసుకున్నవారు ఇక్కడ వరకే గోడ కడతావు అదో అక్కడ వరకే గోడ కడతావు అని మళ్లీ ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్యని చిన్ని రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు ఆంధ్ర రాష్ట్రం విడిపోక ముందు గజట్ నోటిఫికేషన్ ఇస్తే 70 సంవత్సరాలు అవుతున్న ఒక్కసారి కూడా పురావస్తు శాఖ వారు ఈ ప్రాంతంలో పరిశోధన నిర్వహించకుండా ఈ భూములలో అనేక మంది స్థిర నివాసం ఏర్పరచుకోగా రెవెన్యూ అధికారులు ఇళ్ల పట్టాలు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వగా ప్రజల అనుభవంలోకి వచ్చిన భూములను ఇప్పుడొచ్చి మావి అంటే ఎలా కుదురుతుంది అని అని ఆయన ప్రశ్నించారు. ప్రజల అనుభవంలోకి వచ్చిన భూములను ప్రజలక ఇవ్వాలని పురావస్తు శాఖ వారి వద్ద ఉన్న చల్లని గజట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని అంబాకం చిన్ని రాజు డిమాండ్ చేశారు. ఈ ధర్నా పోరాట కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మీనాక్షి అంకమ్మ సిపిఐ నాయకులు తరుణ్ కుమార్ మురళి స్థానికులు ధనుంజయులు శెట్టి పోలా అంకమ్మ తుపాకుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సాంఘీక సేవను అలవర్చుకోవాలి : డా.కె. జయచంద్ర

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో సాంఘీక సేవపై ప్రత్యేక శిబిరంను నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడీ - తిరుపతి రహదారిలో శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ విభాగం అనంతపురం జవహర్ లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ వారి ఆదేశంను అనుసరించి సోమవారం కళాశాలలో ప్రత్యేక శిబిరంను నిర్వహించారు. సాంఘిక సేవ శిబిరంలో మొదటి రోజు వాలంటీర్స్ కు దిశ నిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర కార్యక్రమంను ఉద్దేశించి విద్యార్థులు విద్యార్థి దశలో సాంఘీక సేవ కార్యక్రమంలో పాల్గొనటం అలవర్చుకోవాలని, అందుకు జాతీయ సేవ విభాగం ఎంతో తోడ్పడుతుందని తెలియ చేసారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ జి. లక్ష్మీకాంత్ ప్రత్యేక శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి విద్యార్థులకు తెలియచేసారు. ప్రోగ్రాం ఆఫీసర్ యెస్.చక్రీ శ్రీధర్ మాట్లాడుతూ ఏడు రోజుల శిబిరం అందులోని ప్రణాళికలు గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ పాల్గొని వారి పేర్లు నమోదు చేసుకున్నారు.

వరదుని ఆలయానికి నూతన అభివృద్ధి కమిటీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ ప్రసన్న వరదజరాజస్వామి ఆలయ నూతన అభివృద్ధి కమిటీని నియమించినట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ నూతన అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సుబ్బురామ గుప్త, వైస్ చైర్మన్ గా సురేంద్రబాబు, కమిటీ సభ్యులుగా లీలా కుమార్, ధర్మయ్య, కొల్లూరు జయ, ఇందిరా, మాతయ్య, కరుణాకర్, అంజూరు వెంకటేష్ బాబు, బాలసుబ్రమణ్యం యాదవ్, దామోదర్ రెడ్డిని నియమించారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేయనున్నారు.

పుత్తూరు పురపాలక సంఘము

టెండరు నోటీసు నెం.03/ఇ1/2023-24. తేది: 24-04-2023

ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం.03/ఇ1/2023-24

పుత్తూరు పురపాలక సంఘం నందు 15వ ఆర్థిక సంఘపు నిధులు, 2020 -2021 నుండి ఒక్క పనికి గాను (నిట్ నెం.09/2022-23) రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనికి సంబంధించిన పూర్తి వివరములు ఇ- ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను.

http://tender.apeprocurment.gov.in

కమిషనరు,
పుత్తూరు పురపాలక సంఘం

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా, మా కక్షదారుడు అయిన శ్రీ పోలూరు గోపాలయ్య తండ్రి పి.రాధా క్రిష్ణయ్య ఇంటి నెం.6-601/1, అరువేల వీధి బహుదూరుపేట శ్రీ కాళహస్తి అను వారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై పూర్తి హక్కులు అనుభవము కలిగినటువంటి శ్రీమతి తిరుకాల సరస్వతమ్మ భర్త లేట్ తిరుకాల మునస్వామి ఇంటినెం. 6/963/2 శ్రీరామ్‌నగర్ కాలనీ శ్రీకాళహస్తి వారినుండి రిజిస్టర్ విక్రయ పత్రము ద్వారా కొనుగోలు చేయదలచినారు.

కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా హక్కులు కలిగి, అభ్యంత రములు ఉన్నట్లైతే, తగిన ఆధారాలతో అభ్యంత రములు 15 రోజుల లోపల తెలియజేయ వచ్చును. లేనట్లైతే ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా కక్షదారుడు రిజిస్టర్ పత్రము ద్వారా కొనుగోలు చేసుకోగలరని ఈపత్రిక ప్రకటన ద్వారా తెలియజేడమైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా - బాలాజి రి.డి. - శ్రీకాళహస్తి మండలం - పానగల్ సర్వే గ్రూపు- పానగల్ గ్రామ లెక్కదాఖలు-శ్రీకాళహస్తి - వెంకటగిరి రోడ్డు నకు ఉత్తర పార్శ్వం-.

సర్వేనెం.	విస్తీర్ణం
54/15	0.05 సెంట్లు
54/13బి	0.04 సెంట్లు
54/16	0.52 సెంట్లు
54/16 ఎ2	0.05 సెంట్లు
61/11 ఎ	0.22 సెంట్లు
61/11బి	0.11 సెంట్లు

కె.వి.రమణారావు, డి.ఉమ
అడ్వకేట్స్, శ్రీకాళహస్తి, ఫోన్:9440393064

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MADANAPALLI
I.A.No. 99 OF 2022.
O.S.No. 338 OF 2012

Thupalli Sreekantaiah (Died) & Others
. ...PETITIONERS/PLAINTIFFS
B. Manohar & Others -
. ...Respondents/Defendants

R11. Ganta Jahnavi, D/o Ganta Sreeramulu, aged about 32 years, Hindu, Occ: not know to us, R/a D.No. 19-7-87, Rayalachervu Road, Near Railway Gate, 19th ward, Tirupathi-517301,
R12. Ganta Hima Kumar, Ganta Sreeramulu, aged about 25 years, Hindu, Occ. Not know to us, R/a D.No. 19-7-87, Rayalachevu Road, Near Railway Gate, 19th ward, Tirupathi-517301.

ప్రకటన

పై దావాలో 2వ ప్రతివాది అయిన లేట్ గంటా శ్రీనివాసులు గారి వారసులుగా (legal representatives) పైతెలిపిన అర్.11మరియు అర్.12ను ప్రతివాదులుగా చేర్చుటకు గాను ఐ.ఎ నెం.99/2022 అను పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషనులో R.11 మరియు R.12లకు ఆర్డర్ 22 రూల్ 4.సి.పి.సి. నోటీసులు పత్రికలో ప్రకటన మూలముగా కోర్టువారి అనుమతితో ఇవ్వడమైనది. పై పిటీషనులో R.11 మరియు R.12 అయిన మీకు ఏదైనా ఆక్షేపణ ఉన్నయడల నేరుగా గానీ వకీలు ద్వారా గానీ లేకా వివరములు తెలుపు మనిషి ద్వారా గానీ 10-05-2023వ తేది ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో ఎదుట హాజరయి తెలుపుకొనవలయును. పై చెప్పబడిన దినము నందు నీవు హాజరు కాకుండా తప్పిన యెడల నీపరోక్షమందు దావాను విమర్శచేసి పరోక్షముగా తీర్మానించబడును.

S.V.Bharathwaaz,
Advocate, Madanapalli.